RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 10 | పేజీలు : 4 | మంగళవారం 14 జులై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

ఏఐ యుద్ధాలు చేసినా గెలిచేది సైనికులేనన్న రాజ్‌నాథ్

విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం

సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం

యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్

### అసలు సమస్యే రాకుండా చూసేవాడు

# అద్భుతమైన అధికారి

**మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమావేశం**

**సమస్య రాకముందే పసిగట్టాలి.. అదే సమర్థత అన్న చంద్రబాబు**

**అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లాలి.. నాలుగు గోడలకే పరిమితం కావొద్దని సూచన**

**ఇకపై నెలవారీ ఆర్థిక నివేదికల (వీజు=) ఆధారంగా సమీక్ష ఉంటుందని స్పష్టీకరణ**



**అమరావతి**

"సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించేవాడు మంచి అధికారి అయితే, అసలు సమస్యే తలెత్తకుండా ముందుచూపుతో పనిచేసేవాడు అద్భుతమైన అధికారి. ఆ కోణంలో అధికారులు పనిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియాలంటే అధికారులు నాలుగు గోడలు దాటి ప్రజల్లోకి వెళ్లాల్సిందేనని, వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లగలమని హితవు పలికారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం మాట్లాడారు. డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ ఫలితాలు సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికోసం దేశంలోనే మొదటిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్స్ – వీజు=) ద్వారా రాష్ట్ర ప్రగతిని సమీక్షించుకునే విధానానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. "ఇకపై ప్రతీ నెలా - మిగతా3లో

# సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

**కాపు ఉద్యమ నేత ముద్రగడ ఇకలేరు**

**కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన నేత**

**కాపు ఉద్యమ నేతగా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర**



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత, కాపు ఉద్యమ సారథి ముద్రగడ పద్మనాభం (73) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్తతో ఏపీ రాజకీయ వర్గాల్లో, ఆయన అనుచరుల్లో తీవ్ర విషాదం నెలకొంది. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో 1953, జనవరి 22న జన్మించిన ముద్రగడ పద్మనాభం, కాపు సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం సాగించిన ఉద్యమాలతో రాష్ట్రవ్యాప్తంగా బలమైన నేతగా గుర్తింపు పొందారు. తన రాజకీయ జీవితంలో అనేక పార్టీలలో పనిచేసిన ఆయన, ఇటీవలి కాలంలో వైసీపీలో చేరి, ఆ పార్టీలోనే కొనసాగారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ముద్రగడ, 1977లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1978లో జనతా పార్టీ తరపున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ప్రత్తిపాడు నుంచి గెలిచారు. అనంతరం 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత టీడీపీతో విభేదించి ప్రజా రక్షణ సమితి, తెలుగునాడు పేర్లతో సొంత పార్టీలు స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా కూడా విజయం సాధించారు. రాజకీయ నాయకుడిగా కంటే కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభం రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితులు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆయన అనేక పోరాటాలు, దీక్షలు చేపట్టారు. ముఖ్యంగా, 2016లో తునిలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన 'కాపు ఐక్య గర్జన' సభ, తదనంతర పరిణామాలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించాయి. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన రాజకీయ వైఖరి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఓడిస్తానని సవాల్ విసిరారు. ఆ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఘన విజయం సాధించడంతో, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ముద్రగడ తన పేరును 'ముద్రగడ పద్మనాభరెడ్డి'గా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా మార్చుకున్నారు. గత ఏడాది కాలంగా వయసు రీత్యా పలు ఆరోగ్య సమస్యలతో ఆయన తరచూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ముద్రగడకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## మీనాక్షి నటరాజన్‌కు కడియం శ్రీహరిపై కొండా సురేఖ ఫిర్యాదు

**కొండా సురేఖ, కడియం శ్రీహరి మధ్య వివాదం**

**శ్రీహరి తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారన్న సురేఖ**

**సంయమనం పాటించాలన్న మీనాక్షి నటరాజన్**



తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య నెలకొన్న వివాదం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ వద్దకు చేరింది. మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ భేటీ అయి కడియం శ్రీహరిపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని, అనవసర వివాదాల్లోకి లాగుతున్నారని మీనాక్షి దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దరి మధ్య నెలకొన్న వివాదానికి సంబంధించిన అన్ని అంశాలను వివరించారు. సురేఖ వివరించిన అంశాలను ఓపికగా విన్న మీనాక్షి నటరాజన్ సంయమనం పాటించాలని సూచించారు. చిన్నచిన్న విషయాలను పెద్దగా పట్టించుకోవద్దని సలహా ఇచ్చారు. ఈ వివాదంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి కడియంపై సురేఖ ఫిర్యాదు చేశారు.

## రేవంత్ రెడ్డిపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు

**కేసీఆర్, కేటీఆర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు**

**షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసిన నేతలు**

**సీఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ తమ ఫిర్యాదుల్లో వారు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నాయకుల రక్తం పంటలపై చల్లితే అవే పండుతాయని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. భారతీయ న్యాయ సంహిత 2023 కింద తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో... చెలగాటమొద్దు!




**అనంతపురం**
**జులై 14 సీమ వార్త**
**సాయంత్రం.**

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్ల బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఉన్నత చదువుకు శాతంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో ర్యాలీగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద వచ్చి అర్ధనగ్న భిక్షాటన చేస్తూ ధర్నా కార్యక్రమం దాదాపు గంటపాటు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ గేటు ముందర కేటాయించారు అనంతరం డి ఆర్ ఓ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతు నాయుడు కుల్లాయి స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం ఒత్తిడి తెస్తుంటే ప్రభుత్వం మాత్రం ప్రేక్షక పాత్ర పోషించడం దురదృష్టకరం. విద్యార్థుల చదువులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారి భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఫీజు రీయింబర్స్మెంట్ అందకపోవడంతో విద్యార్థులు కోర్సు పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందక వచ్చిన ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు తీసుకొస్తామని చెబుతున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు పరిశ్రమలు వస్తే దానిలో ఉద్యోగాలు చేయడానికి విద్యార్థుల దగ్గర ఈ రాష్ట్రంలో సర్టిఫికెట్లు లేవని మండిపడ్డారు.పీజీ విద్యార్థుల ఉన్నత విద్యకు అడ్డంకిగా మారిన జీవో నెం.77ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. యువగలం పాదయాత్రలో మన ప్రభుత్వ అధికారంలోకి వస్తేనే వందరోజుల్లో జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేటికి ఈ అంశం పైన విద్యాశాఖ మంత్రి ఏ మాత్రం కూడా మాట్లాడటం లేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400కు పైగా విడుదల చేయాలన్నారు ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహాయాదవ్ వెంకట్ నాయక్ వంశీ మంజు చందు ఉమామహేష్ నాయకులు నవీన్ పవన్ రాజు రాజేష్ స్వామి తరుణ్ నాని బాబ్జాన్ సాయి అపాన్ సుశ్రుత్ సమీర్ జై వర్ధన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మంగళవారం 14 జూలై 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## పాసు బుక్కులపై నేతల ఫోటోలు వద్దు...
# బుక్కు రైతు హక్కు..!!

....యాడికి మండలానికి నీరు తెస్తా....ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి

రీ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి.





**తాడిపత్రి, జులై 11, సీమ వార్త సాయంత్రం:**

యాడికి మండలం చందన గ్రామంలో రీసర్వే పనులు పూర్తికావడంతో మండల వ్యాప్తంగా 2150 మంది రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులను తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పాసుబుక్కుపై నేతల ఫోటోలు ఎందుకు? అది మీ కష్టం, మీ భూమి. హక్కు మీకు మాత్రమే ఉంటుంది. రీసర్వే ద్వారా భూ రికార్డులు పక్కాగా ఉంటాయి. ఇకపై భూ వివాదాలకు తావు ఉండదు. యాడికి మండల రైతులకు సాగునీరు అందించడం నా ప్రధమ కర్తవ్యం. చంద్రబాబు గ నాయకత్వంలో రైతు సంక్షేమే మా ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గుత్తి మండలం తొండపాడులోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో జరిగిన వివాహ వేడుకకు, పెద్దపప్పూరు మండలం చెర్లోపల్లి గ్రామంలోని నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు, గృహస్తులను ఆశీర్వదించారు.

# పవన్ కోసం.. అరచేతితో హారతి..

పెనుకొండ గుడి లొ....వీర మహిళ శ్రీదేవి.

పవన్ ఆరోగ్యం మెరుగుపడాలని... పెనుగొండ గుడిలో పూజలు.

**పెనుగొండ జులై 14 సీమ వార్త సాయంత్రం.**



తమ అభిమాన నేత జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని భగవంతుని ఆశీస్సులు ఆయనకు ఉండాలని కోరుకుంటూ పవన్ కళ్యాణ్ పై తనకున్న అభిమానాన్ని నిరూపించుకుంది జనసేన వీర మహిళ పెనుకొండ శ్రీదేవి.వివరాల్లోకెళితే పెనుగొండ పట్టణంలోని ఊరు వాకిలి ఆంజనేయ స్వామి ఆలయంలో పట్టణ జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కూటమి నాయకుల సమక్షంలో పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వీర మహిళ శ్రీదేవి పవన్ పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ ఆంజనేయ స్వామికి అరచేతులొ కర్పూరం పెట్టుకొని హారతి ఇచ్చిన సంఘటన అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది.

# అస్మిత్ ఆశయానికి కాలువతో నాంది..!!

.....జెసి అష్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న యాడికి కాలువ పూడికతీత పనులు

....హిటాచీలతో ముళ్లపొదల తొలగింపు - 26 గ్రామాలకు సాగు, త్రాగునీటికి మార్గం సుగమం



**తాడిపత్రి జులై 14 సీమ వార్త సాయంత్రం.** తాడిపత్రి శాసనసభ్యుడు జెసి అష్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో యాడికి మండలంలోని యాడికి ప్రధాన కాలువలో పూడికతీత మరియు ముళ్లపొదల తొలగింపు ప్రక్రియ 5వ రోజు కొనసాగుతోంది. హిటాచీల సహాయంతో వేగంగా జరుగుతున్న ఈ పనులను ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఏళ్ల తరబడి పూడిపోయి, ముళ్లపొదలు పెరిగిన కాలువను శుభ్రం చేయడంతో రాబోయే సీజన్‌లో నీటి ప్రవాహం ఎలాంటి అడ్డంకి లేకుండా సాగుతుంది. ఈ ప్రధాన కాలువ ద్వారా యాడికి మండలంలోని 26 గ్రామాలకు పైగా రైతులకు సాగునీరు మరియు గ్రామాలకు త్రాగునీరు అందుతుంది. కాలువ పూడికతీత పనులతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సమయానికి నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక నాయకులు తెలిపారు.



# విద్యార్థుల భవిష్యత్తుతో... చెలగాటమొద్దు..!!




.....అనంత లో మూతపడ్డ ఎస్సీ హాస్టల్లో తిరిగి ప్రారంభించాలి

....ఉన్నత చదువుకు శాపంగా మారిన జీవో నెం.77ను రద్దు చేయాలి.

.....ఫీజు రీయింబర్స్‌మెంట్ 6400 కోట్లకు పైగా బకాయిలు వెంటనే విదుదల చేయాలి

....ప్రభుత్వ బిసి, ఎస్సీ ఎస్టీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలిలి

అనంత లొ....ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద.... అర్ధనగ్న బిక్షాటన చేస్తూ ధర్నా.



# "సర్" గడువు పెంచారు.... గమనించాలి..!!

....మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలకు పరిటాల సునీత ఆదేశం

.....బుధవారం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని సూచన

....అభివృద్ధి, ఎస్ఐఆర్ ప్రధానాంశాలుగా ఉండాలన్న సునీత

**అనంతపురం జులై 14 సీమ వార్త సాయంత్రం.**

ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ గడువు పెంచిన నేపథ్యంలో మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు ప్రత్యేకంగా ఆ అంశంపై దృష్టి సారించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బుధవారం రోజు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించాలని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్ ఛార్జిలు వారి మండల స్థాయిలో పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. యూనిట్, గ్రామం, పోలింగ్ బూత్ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ పరంగా చేపట్టాల్సిన అంశాలపై చర్చించి అవసరమైన తీర్మానాలు చేయాలన్నారు. అక్కడ తీర్మానం చేసిన అంశాలను మై టీడీపీ యాప్ లో నమోదు చేయాలన్నారు. యాప్ లో అప్లోడ్ చేయకపోతే సమావేశం జరిగినట్లు పార్టీ పరిగణనలోకి తీసుకోదని స్పష్టం చేశారు. అభివృద్ధి అంశాలతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి ఈ సమావేశంలో చర్చించాలన్నారు. ఈనెల 14వ తేదికి గడువు ముగిసినప్పటికీ ఎన్నికల కమిషన్ రాష్ట్రంలో గడువు పెంచిందన్నారు. ఈనెల 24వరకు బీఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫామ్ లు తీసుకుంటారన్నారు. ఇంకా ఎవరైనా ఎన్యూమరేషన్ ఫామ్ లు ఇవ్వకపోతే.. బీఎల్ఏలు వారి ఇళ్లకు వెళ్లి సేకరించాలన్నారు. దీనిని క్లస్టర్, మండల ఇన్ ఛార్జిలు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు..

# ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు.





**పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య దిక్సూచికలు.**
**ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**

**పులివెందుల జులై 14 (సీమ వార్త): సాయంత్రం** సింహాద్రిపురం మండలం, నిడివెళ్ల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. ఐదవ రోజు కార్యక్రమానికి భాగవతులు ఏ రఘురామిరెడ్డి అధ్యక్షత వహించారు. రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు.ఎడారిలో ఒయాసిస్ లాగా ఆధునిక మానవునికి ఆధ్యాత్మిక క్షేత్రాలు, భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు,ఆధ్యాత్మిక వేత్తలతో సంభాషణలు ప్రశాంతిని కలిగిస్తాయన్నారు. పురాణ ఇతిహాసాలు సమాజానికి నిత్య దిక్సూచికలు, చైతన్య దీపికలు అన్నారు. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం కాగా, మహాభారతం ఒక ధర్మశాస్త్రము,నీతిశాస్త్రము కాగా శ్రీమద్ మహా భాగవతము మోక్ష శాస్త్రం అని తులసి రెడ్డి అభివర్ణించారు. శ్రీమన్నారాయణుని దశావతారాల వర్ణనా వైభవమే శ్రీమద్ భాగవతం. ఇది ఒక అమృత భాండాగారం. ధ్రువుడు, ప్రహ్లాదుడు, ముచి కుందుడు,అంబరీషుడు, కుచేలుడు, గజేంద్రుడు ఇలాంటి భాగవతోత్తముల కథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్షశాస్త్రమే భాగవతం. భాగవతాన్ని భక్తిశ్రద్ధలతో పఠించినా,విన్నా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి.వ్యాస మహర్షి భాగవతాన్ని సంస్కృతంలో వ్రాయగా దీనిని బమ్మెర పోతనా మాత్యుడు, బొప్ప రాజు గంగరాజు, ఏర్చూరి సింగన,వెలిగందల నారయ తెలుగులో ఆంధ్రీకరించారు. పోతనామాత్యుని తెలుగు పద్యాలు మధురాతి మధురంగా ఉంటాయి. వారం రోజులపాటు భాగవతాన్ని చదవడం,వినడం, నిర్వహించడాన్ని భాగవత సప్తాహం అంటారు.కలియుగ ఆరంభంలో గంగా నది తీరాన శుక మహర్షి అధ్యక్షతన పరీక్షిత్తు మహారాజు మొట్టమొదటి భాగవత సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి.అటువంటి పరమ పవిత్రమైన భాగవత సప్తాహం కార్యక్రమాన్ని ఆదిశంకరాచార్య భాగవత భక్త సమాజం ఎంతో నిష్టతో, భక్తిశ్రద్ధలతో నిడివెళ్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఆదిశంకరాచార్య భాగవత భక్త సమాజం అధ్యక్షులు కే పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం గంగిరెడ్డి, సలహాదారుడు ఎం సుధాకర్ రెడ్డి,కోశాధికారి వి.సూర్యనారాయణ రెడ్డి, మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, భాగవతులు బాబుల్ రెడ్డి, కసునూరు రామలింగారెడ్డి,అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పోస్టర్స్ విడుదల




**గాండ్లపెంట జూలై 14 సీమ వార్త సాయంత్రం.** సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్థసారథి రెడ్డి మరియు శ్రీ సత్యసాయి జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఫణీంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు అందిస్తున్న సేవలు గురించి ప్రజలకు తెలియాలని ఆర్థిక అక్షరాస్యత అవగాహన మరియు సహాయం సంబంధించిన పోస్టర్లను ఎన్పీ కుంట మండలం మరియు గాండ్లపెంట మండలం గ్రామ సచివాలయాలు మరియు రైతు సేవా కేంద్రాల దగ్గర అతికించడం జరిగింది . గ్రామీణ ప్రజలకు బ్యాంకు సేవలు మరింత దగ్గర అవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవేర్నెస్ ఫండ్ తో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు నడుస్తున్నాయి . వీటిని లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ సహకారంతో విడ్స్ సంస్థ నిర్వహిస్తోంది. కదిరి గాండ్లపెంట ఎన్ పి కుంట మండలాల సంబంధించి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం రెవెన్యూ కాలనీ కదిలి నందు కలదు . మరణించిన వారి ఖాతాల పరిష్కారం , నామినేషన్ నమోదు , కేవైసీ పై అవగాహన , బ్యాంక్ ఖాతాల సేవలు , డిజిటల్ బ్యాంకింగ్, ప్రభుత్వ సామాజిక భద్రత పథకములు , రుణాలపై అవగాహన, సైబర్ భద్రత మరియు సైబర్ మోసాలు నివారణ అవగాహన ఆర్థిక అక్షరాజ్యత ద్వారా మొదలైన సేవలు అందించబడుతాయి అని అక్షరాస్యత కౌన్సిలర్స్ వీర మారుతి, నారాయణ ,నీరజ తెలిపారు.

## పురం....ప్రతిభా సంబరాలకు మంత్రులకు ఆహ్వానం.

**హిందూపురంలో 19 న ఈడిగ గౌడ ఫది మరియు ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు.**
**మంత్రులను ఆహ్వానించిన ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం నాయకులు.**
**పాల్గొన్నా... గోరంట్ల మండలం ఈడికి సంఘం అధ్యక్షులు గిరిధర్ గౌడ్.**



**గోరంట్ల జులై 14 సీమ వార్త సాయంత్రం.** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం ఆర్య ఈడిగ, గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని ఈడిగ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ నందు పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పూర్తి అయిన 2026 వ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 19వ తేదీన ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నారు, ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యేందుకు విజయవాడ లో గల సెక్రటేరియట్ నందు మంగళ వారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి ఎస్, సవితమ్మ కి, కు,మరియు జిల్లా ఇంచార్జి మంత్రి, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ కి, ఏపీఎస్ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ కొనకళ్ళ సత్య నారాయణ కి, ఈడిగ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి కి, మాజీ కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ తాతా జయ ప్రకాష్ నారాయణ్ కి, తదితరుల ను సాధారణంగా ఆహ్వానించారు, ఈ కార్యక్రమం లో ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున గౌడ్,రోద్దం మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య, గోరంట్ల గిరిధర్ గౌడ్, లక్ష్మీపతి గౌడ్, సదాశివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పర్వత అధిరోహకుడు .ఈశ్వర్ కు ఘన సన్మానం



**మడకశిర జూలై 14 సీమ వార్త సాయంత్రం** కడప జిల్లా టిడిపి అధ్యక్షులు చదివిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మంగళవారం పర్వత అధిరోహితుడు ఈశ్వరుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్వత అధిరోహకుడు ఈశ్వర్ మాట్లాడుతూ నన్ను గుర్తించి సత్కరించిన టీడీపీ జిల్లా అధ్యక్షులు చదిపిరాళ్ల భూపేష్, సుబ్బారామి రెడ్డి , చదిపిరాళ్ల రాజేష్ రెడ్డి , అలాగే గండికోట మాజీ సర్పంచ్ గురు ఈశ్వర్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నేనుచేస్తున్న సాహస క్రీడల సేవను గుర్తించి చూపిన ఈ అభిమానం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఈ ప్రోత్సాహం నాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. భవిష్యత్తులో కూడా మరింత మంది యువతకు, ముఖ్యంగా దివ్యాంగ విద్యార్థులకు సాహస క్రీడల్లో శిక్షణ అందిస్తూ మంచి అవకాశాలు కల్పించేందుకు నా వంతు కృషి కొనసాగిస్తాను అని ఈశ్వర్ తెలిపారు.

## ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తాం...



**బద్వేల్ జూలై 14 సీమ వార్త. సాయంత్రం.** 3వ వార్డు (వల్లెరవారిపల్లి) సచివాలయం పరిధిలోని బూత్ నెంబర్లు 254, 255, 256లో జరుగుతున్న సర్ ప్రక్రియపై నిర్వహించిన బిఎల్ఏ ల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగ కమిటీ కార్యదర్శి గుర్రంపాటి రమణారెడ్డి మరియు 3 వ వార్డు వైసిపి యూత్ నాయకులు నాగలకుంట్ల వివేక్ రెడ్డి (రైల్వే క్లాస్ 1 కాంట్రాక్టర్)పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్ ప్రక్రియను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా బీఎల్ఏ లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు హక్కు అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పై కార్యక్రమం లో వైసీపీనాయకులు గొత్తల రమణయ్య ,గనుమంతు వెంకట సుబ్బయ్య,నాగలకుంట్ల రామచంద్రారెడ్డి,వెంకటరెడ్డి,బెల్లం సుబ్బారెడ్డి నరసింహ, కృష్ణ,అనకర్ల యంగయ్య,శ్రీను, ఓబుగల్లశ్రీను మరియు బిఎల్ఏ లు,బీఎల్ఓ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నూతన ఎస్ఐ ని ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు



**మడకశిర జూలై 14 సీమ వార్త సాయంత్రం** స్థానిక స్టేషన్లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన నూతన ఎస్సై కృష్ణారెడ్డిని టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. అన్నవరం దేవాలయ ఆలయ కమిటీ మెంబర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, మాజీ కౌన్సిలర్ తదితరులు ఎస్సై కృష్ణారెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు.

## సర్ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న బిఎల్ఓ బి ఎల్ ఏ



**మడకశిర జూలై 14 సీమ వార్త సాయంత్రం** నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం గుడిబండ గ్రామంలో సర్ చివరి రోజున బూత్ నెంబర్ 70,.71 నందు తాత్కాలిక వలస సోదరుల ఓటర్ వెరిఫికేషన్ బి ఎల్ ఓలతో కలిసి పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ జానీ, బూతు ఇంచార్జ్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో సర్ ప్రక్రియ గడువు 24 వరకు పొడిగింపు

**అధికారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎన్నికల అధికారి రమేష్ రెడ్డి**



**తాడిపత్రి జులై 14 సీమ వార్త సాయంత్రం.** ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ – సర్ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 24 వరకు పొడిగించిందని తాడిపత్రి ఎన్నికల అధికారి రమేష్ రెడ్డి తెలిపారు.ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అభ్యర్థన మేరకు ఈసీ 14.07.2026న ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన వివరించారు. రీవైజ్డ్ షెడ్యూల్ ప్రకారం బియల్ఓ ల ఇంటింటి సర్వే, 15.06.2026 నుండి 24.07.2026 వరకు పోలింగ్ స్టేషన్ల తుబద్ధీకరణ 24.07.2026 లోపు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురణ : 31.07.2026 అభ్యంతరాలు, దరఖాస్తుల స్వీకరణ : 31.07.2026 నుండి 30.08.2026 వరకు ఫైనల్ ఓటర్ల జాబితా: 03.10.2026 ఉంటుందాని అన్నారు. ఈ అవకాశాన్ని అధికారులు, రాజకీయ పార్టీలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రమేష్ రెడ్డి కోరారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణలకు సంబంధించి ఎవరికైనా సమస్యలు ఉంటే బియల్ఓ లను సంప్రదించాలని సూచించారు. ఈ మార్పులపై విస్తృత ప్రచారం చేయాలని, రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా సమాచారం ఇవ్వాలని ఈసీ ఆదేశించిందని తెలిపారు.

## గురువుల నోట కృతజ్ఞత మాట.. థాంక్యూ సీఎం సార్.

**పాలసముద్రం హైస్కూల్లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఉపాధ్యాయులు.**
**సిపిఎస్ ఉద్యోగులకు ఓ పి ఎస్ విధానం అమలుపై హర్షం.**





**గోరంట్ల జులై 14 సీమ వార్త సాయంత్రం.** పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సిపిఎస్ ఉద్యోగులకు ఓ పి ఎస్ విధానాన్ని అమలుపరిచినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి ధన్యవాదాలు తెలియజేస్తూ 'థాంక్యూ సీఎం సార్'అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులు యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం మరియు సిపిఎస్ నుండి ఓ పి ఎస్ కు మారిన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు మా జీవితాల్లో నిజమైన పండుగ వచ్చిన రోజు దాదాపుగా 20 సంవత్సరాల సుదీర్ఘ ప్రయత్నాల ఫలితంగా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో ఈరోజు మా కుటుంబాల్లో వెలుగులు నిండాయని ఓ పి ఎస్ ఉద్యోగులు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ చంద్రబాబు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఆ సంతోషంలో ఎస్ టి యు ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందరూ కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు మిగిలిన సిపిఎస్ ఉద్యోగులకు కూడా ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరా రమనీ మనోహరాచారి, రాధా రమణ,సునీత, సునీతమ్మ,గోపికృష్ణ, ఈశ్వరప్ప ,రేణుక,ప్రమద, రవీంద్రనాథ్,విజయలక్ష్మి, కాంతామణి,సలీం భాష, జరీనా, గంగరాజు తదితరులు పాల్గొన్నారు

సీమ వార్త సాయంకాలం
మంగళవారం
14 జూలై 2026

# పవన్ కోలుకోవాలని పెనుకొండ లో పూజలు

**......జనసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు....పాల్గొన్న ఎన్డీయే కూటమి నాయకులు.**



**పెనుకొండ, జూలై 15 సీమ వార్త సాయంత్రం.** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ, పెనుకొండ పట్టణంలోని ఊరి వాకిలి ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ ఆంజనేయస్వామి వారి సన్నిధిలో ప్రత్యేక అర్చనలు నిర్వహించి, శ్రీ పవన్ కళ్యాణ్ గారు త్వరగా పూర్తిస్థాయిలో కోలుకుని ప్రజాసేవలో మునుపటిలాగే సేవలందించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కాళంగి శబరీష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ గారు త్వరగా ఆరోగ్యవంతులై ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ కౌన్సిలర్ హనుమంతు నాయకులు ప్రభంజన స్వామి,త్రివేంద్ర బాబుల్ రెడ్డి, పులుగూర శ్రీనివాసులు, నరేంద్ర, బోయ నంజుండ, షమీ, సూరి, బోయ సోము , గోపి కృష్ణ,రమేష్,బిజెపి రామకృష్ణ రామాంజనేయులు,జనసేన శ్రీదేవి,ఎన్డీఏ కూటమి నాయకులు, జనసేన నాయకులు, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పిఆర్సి కమిషన్ నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలి.

**.....ఫ్యాప్టో జిల్లా చైర్మన్ గజ్జల హరి ప్రసాద్ రెడ్డి.**
**.... మేనిఫెస్టో సాక్షిగా హామీ ఇచ్చి మోసం చేశారు.**
**..... పుట్టపర్తి జిల్లా కేంద్రంలో నిరసన గళం వినిపించిన... ఫ్యాప్టో.**




**నంబులపూలకుంట: జులై 14 (సీమవార్త సాయంత్రం):** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తక్షణం పరిష్కరించాలని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి, సెక్రటరీ జనరల్ గౌస్ లాజాం డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ర్యాలీ, పికెటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాడు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లే లక్ష్యంగా మ్యానిఫెస్టో సాక్షిగా అనేక హామీలు ఇచ్చి అందలమెక్కిన తర్వాత అమలులో మీనమేషాలు లెక్కించడం ఏమిటని ప్రశ్నించారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దుకు చట్ట సవరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. 11 పి ఆర్ సి గడువు ముగిసి మూడు సంవత్సరాలు అవుతున్న కనీసం 12వ పిఆర్సి కమిషన్ నియమించలేకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. పిఆర్సి ఆలస్యం అవుతున్న దరిమెల నష్ట నివారణ చర్యల్లో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు మధ్యంతర మృతి ప్రకటన మాటే ఎత్తకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణం 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు దవ్యోల్బన ప్రభావంతో ఉద్యోగి ధరల పెరుగుదల భారం మోయలేక కుదరవుతున్న వేళ ఐదు డిఏలు పెండింగ్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని, కాలానుగుణంగా కరువు బత్యం ప్రకటిస్తామన్నమాట ఏమైందని,వెంటనే పెయింటింగ్ డిఏ లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్, జిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానం తీసుకొస్తామని ఇచ్చిన హామీ అమలుపై కాలయాపన ఏమిటని వెంటనే పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిల చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి విడతల వారీగా ఉద్యోగి ఖాతాల్లోకి డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. 2025 బదిలీలలో బదిలీ పొంది రిలీవర్ లేని కారణంగా రిలీవ్ కాని ఉపాధ్యాయులకు వెంటనే రిలీవ్ చేయాలి తెలిపారు. కరోనా సమయం నుండి ఇప్పటివరకు మరణించిన ఉద్యోగి వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కాలంగా ఏకీకృత సర్వీస్ సమస్య పెండింగ్లో ఉందని వెంటనే ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సమస్యను పరిష్కరించి, అర్బన్ ఎంఈఓ పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాల స్థాయిలో బోధనేతర పనులను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లుల విషయంలో ఉత్పన్నమవుతున్న సమస్యలను పరిష్కరించాలని,మీూ టీచర్ల పదవీ విరమణ వయసు పెంచి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకులాల, ఎయిడెడ్ యాజమాన్య ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పాత పద్ధతిలోనే క్వాంటం ఆఫ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై చొరవచూపి ఉద్యోగ సంఘాలతో చర్చించి తక్షణం పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, చంద్ర, సురేంద్ర, షమీవుల్లా, రామకృష్ణ, గోపాల్ ఎస్ టి యు వెంకటేష్, జవహర్, రామ్మోహన్, గోపాల్ నాయక్, జయ కృష్ణ, లక్ష్మీ ప్రసాద్, వేణుగోపాల్, శ్రీనివాసులు రెడ్డి, పురుషోత్తం రెడ్డి,ఉదయ్ కుమార్, ఏపీటీఎఫ్ అశోక్, శ్రీనివాసులు, ఆదిభయన్న, రవీంద్రారెడ్డి, నరసింహారెడ్డి, రాజశేఖర్, రామకృష్ణ లత, యుటిఎఫ్ జయ చంద్రారెడ్డి, రామకృష్ణ నాయక్, భూతన్న,జిహెచ్ బాబు, లక్ష్మీనారాయణ , అమర్ నారాయణరెడ్డి, చెన్నకేశవులు, వైఎస్ఆర్టిఏ రమణారెడ్డి, రాజగోపాల్, ప్రతాపరెడ్డి, ప్రకాష్ రెడ్డి , సురేష్ , శ్రీనివాసులు రెడ్డి, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రంగస్వామి, రామలింగయ్య , నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ ఆల్వార్ తిరుమంజనం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర జూలై 14 సీమ వార్త సాయంత్రం** తిరుమల తిరుపతి దేవస్థానంలో సోమవారం నిర్వహించిన కోయిల్ అల్వార్ తిరుమంజనం కార్యక్రమంలో అధికారులు, సహచర బోర్డు సభ్యులతో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు పాల్గొన్నారు. ఎంతో వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి జులై 14 సీమ వార్త సాయంత్రం** యాడికి మండలము, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో జొన్నగిరి ప్రాంతంలో ఉంటున్న వారు ు ఖ రంగన్న మనవరాలు సాత్విక నామకరణ శుభ సందర్భంగా వారి కుటుంబం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. దాదాపు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న జొన్నగిరిలో నివాసం ఉంటున్న ుఖ. రంగన్న భార్య మనోహరమ్మ కుమారుడుుఖ. ఉదయ్ కిరణ్ భార్య ఎ.శ్రావణి వారి కుమార్తె సాద్విక నామకరణ శుభ సందర్భముగా అగాపే ఆశ్రమంలో పెద్దలకు అన్నదానం చేయడం ద్వారా తమ కుమార్తెకి పెద్దల ఆశీర్వాదాలు రావాలని ప్రేమతో భోజనాలు సిద్ధం చేయించుకొని, దూరమైనప్పటికీ ఆశ్రమంలోనికి విచ్చేసి వృద్ధులకు ,నిరాశ్రయులకు భోజనాలు వడ్డించారు. వారు కూడా నిండు మనసుతో దీవించారు. ఈ కార్యక్రమంలో ుఖ. సుకుమార్, ప్రవీణ్, సాగర్, గణేష్ ,జాషువా, రేవంత్ ,చిన్న, ప్రవీణ్ బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమంలోని వారు,ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ గారు కూడా దీవించి వరి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కులాల మధ్య చిచ్చు పెట్టి కుటిల రాజకీయాలు తెరతీశారు : ఆటో ప్రసాద్

**ప్రశ్న రావణ్ కు మద్దతు, పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యలపై జనసేన తీవ్ర విమర్శలు**



**తాడిపత్రి జులై 14 సీమ వార్త సాయంత్రం :** ఒక కులాన్ని, ఒక మతాన్ని కించపరిచే వ్యక్తికి మద్దతు తెలపడం నాయకుల అహంకారానికి నిదర్శనమని జనసేన పార్టీ రాయలసీమ ఎలక్షన్ జోనల్ కమిటీ సభ్యులు ఆటో ప్రసాద్ మండిపడ్డారు. హిందూ దేవుడు శ్రీరాముడిని మరియు హిందూ దేవతలను అవమానించేలా మాట్లాడిన ప్రశ్న రావణ్ అలియాస్ జోసెఫ్ అనే యూట్యూబర్ కు వైసీపీ నాయకులు మద్దతు తెలుపుతున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల జరిగిన సమావేశంలో ఆ వ్యక్తిని సమర్థిస్తూ "అతనిని గెలిపిస్తాం" అని మాట్లాడడం కుట్ర రాజకీయాలకు నిదర్శనమన్నారు. "మీటింగ్ పెట్టింది దేని గురించో దాని గురించి మాట్లాడాలి. కానీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని టార్గెట్ చేస్తూ, హిందూ భావాలను కించపరిచే వ్యక్తికి జై కొట్టడం ఏమిటి? కులాల మధ్య చిచ్చు పెట్టి 2029లో అధికారంలోకి వస్తామని పగటి కలలు కనడం మానుకోవాలి" అని ఆటో ప్రసాద్ హెచ్చరించారు. "ఆంధ్రప్రదేశ్ లో ప్రశాంతను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు. ఇకపై మా నాయకుడు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాతే సాహించేది లేదు అని అన్నారు.

## టిడిపి నాయకుడి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ,

**రూ 20 వేల ఆర్థిక సహాయం అందజేత**



**మడకశిర జులై 14 సీమ వార్త సాయంత్రం** మండల పరిధిలోని జమ్మానిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నరసింహప్ప అకాల మరణం పట్ల ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో నరసింహప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి బాసటగా నిలుస్తూ అంత్యక్రియల నిమిత్తం రూ. 20,000/- తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు భరోసా ఇచ్చారు.

## సోమందేపల్లి లో ఎయిర్ టెల్ సమస్య




**సోమందేపల్లి జూలై 14 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలో మంగళవారం ఉదయం నుండి ఎయిర్ టెల్ సమస్యతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎయిర్ టెల్ నెట్ వర్క్ సమస్యతో నెట్ పనిచేయకపోవడంతో స్టూడెంట్స్ వ్యాపారస్తులు అసహనం వ్యక్తం చేశారు. సమస్యను గుర్తించిన కంపెనీ టెక్నీషియన్స్ కేబుల్ సరి చేశారు. దీంతో నెట్ వర్క్ అందుబాటులోకి రావడంతో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీ చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన నరసింహ రావు



**సోమందేపల్లి జూలై 14 సీమ వార్త సాయంకాలం :** మండల కేంద్రంలో వెలిసిన తొగట వీర క్షత్రియుల ఆరాధ్యదైవమైన శ్రీ చౌడేశ్వరి ఆలయంలో మంగళవారం ఉదయం పెనుకొండ నియోజక వర్గ పరిశీలకులు నరసింహారావు, తహసిల్దార్ మారుతి,రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, మాస్టర్ వీవర్, సీనియర్ నాయకులు డీసీ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేయించారు. డీసీ ఈశ్వరయ్య విచ్చేసిన అధికారులకు, నాయకులకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో అల్పాహార విందు ఏర్పాటు చేసి ఆదిత్యం అందించారు. ఈ కార్యక్రమంలో డీసీ లోకేష్, జ్యోతి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు,గట్టు మహేంద్ర, అశ్వర్థ, జేసీబీ కొత్తపల్లి రంగా,రంగన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ నూతన టీడీపీ ఇంచార్జ్ ని కలసిన.... జనసేన జనసైనికులు.





**బద్వేల్ జూలై 14 సీమ వార్త సాయంత్రం.** నేడు తెలుగుదేశం పార్టీ బద్వేల్ నూతన ఇంచార్జ్ డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి గారిని తన నివాసం వద్ద జనసేన పార్టీ నాయకులు సివిల్ సప్లై డిపార్ట్మెంట్ రాష్ట్రస్థాయి విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ తుడిమెళ్ళ మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి కలవడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బద్వేల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఏఎంసి డైరెక్టర్ చిన్ని సుబ్బారావు,సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి,కోటపాటి వెంకటేష్,బాల నరసింహులు,మరియు బలిజసంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య ,శ్రీకాంత్ రెడ్డి,లక్ష్మీనారాయణ,నారాయణస్వామి ,రమణ యాదవ్ ,ఇమ్రాన్,బోలా వెంకట్,గాజుల వంశీ,దద్దం నాగార్జున,బి శ్రీనివాస్,తోట బాలచంద్రుడు,తుడిమెల్ల సురేంద్ర,తోట రాము ,శ్రీకాంత్ ,పోలు సుధాకర్,సింగంశెట్టి సుధీర్,సి వెంకటేష్,తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెల్పడం జరిగినది .

## అమ్మవారి దర్శనలో ఆర్యవైశ్యులు.

**....కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) అధ్యక్షులు, కమిటీ సభ్యులు,**



**బద్వేల్ జూలై 14 సీమ వార్త సాయంత్రం.** మంగళవారం ఉదయం మాధవరం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ,సెక్రటరీ సి,వి నాగేశ్వరరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిశెట్టి ప్రసాద్, మరియు కొలిశెట్టి సుబ్బారావులకు అమ్మవారి శాల కమిటీ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు మరియు పలువురు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, అనంతరం ఉమామహేశ్వరరావు ను జిల్లా ఉపాధ్యక్షులుగా ప్రకటించి శాలువా సత్కరించి వారికి అభినందనలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బియ్యపు నరసింహ ప్రసాద్, దేవతి మోహన్,అనిత్ పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881